నేడు, రేపు ఎంజీయూలో పుస్తక ప్రదర్శన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నవతెలంగాణ పబ్లిషర్స్, బుక్ హౌస్ ఆధ్వర్యంలో ఈ నెల 30 ,31తేదీల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్టు. నవతెలంగాణ బుక్‌హౌస్ మేనేజర్ రఘువరన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పుస్తక ప్రదర్శనను ఎంజీయూ రిజిస్టర్ అల్వాల రవి ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో పోటీ పరీక్షలు, విద్యార్థుల అకాడమిక్ పుస్తకాలతో పాటు,తెలుగు సాహిత్యం, చరిత్ర, జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాసం, లా, సాహిత్యం, పలు రకాల పుస్తకాలుప్రదర్శించబడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు, మేధావులు, ఈ పుస్తక ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం | జులై 30, 2024 | www.navatelangana.com

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిది

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రయివేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 112 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)పథకం ద్వారా మంజూరు అయిన రూ. 36,26,500 విలువ గల చెక్‌లను సోమవారం నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని చెప్పారు.

రైతులకు రెండవ విడత గుడ్ న్యూస్

- 83650 రైతులు..1014.68 కోట్లు
- నేడు లక్షన్నర లోపు రుణమాఫీ నిధుల జమ
- కలెక్టరేట్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రెండో విడత రైతు రుణమాఫీ పై రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. నేడు అసెంబ్లీ వేదికగా నిధులు విడుదల కానున్నాయి. అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి లక్షన్నర లోపు రుణమాఫీ చేసి రైతు అకౌంట్లో డబ్బులు జమ చేయనున్నారు. రెండో విడతలో లక్షన్నర వరకు రైతుల రుణాలు మాఫీ చేయనున్నారు. ఈ నగదును రైతుల రుణ ఖాతాల్లో జమచేస్తారు. జులై 18న తొలి విడత రుణమాఫీ చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం రూ. లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. తొలివిడతలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లక్ష లోపు రుణాలు తీసుకున్న 83121 మంది రైతు ఖాతాలో 481.63 జ వ ం చేశారు. మరో రెండు విడతల్లో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అయితే లక్షన్నర లోపు రెండో విడతలో, రెండు లక్షల లోపు మూడో విడతలో రుణమాఫీ చేయనున్నారు. అయితే రెండో విడత రుణమాఫీ కోసం రైతులు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. మొదటగా జూలై 31వ తేదీన రెండో విడతలో లక్షన్నర రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించినప్పటికీ నేడు (మంగళవారం) లక్షన్నర లోపు రుణమాఫీ చేయనున్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లక్షన్నర లోపు రుణం తీసుకున్న 83650 రైతుల ఖాతాలో 1014.68 కోట్ల రూపాయలను జమ చేయనున్నారు. రెండో విడత రుణమాఫీ చేసి అసెంబ్లీలో చర్చ పెట్టే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కాగా ఆగస్టు 15వ తేదీలోపు మొత్తం రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మూడో విడతలో రెండు లక్షల వరకు రుణం తీసుకున్న వారికి లబ్ధి చేకూరనుంది.

కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమం....

రైతు పంట రుణమాఫీలో భాగంగా రెండవ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని నేడు కలెక్టరేట్‌లోని ఉదయదిత్య భవన్లో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్యాంకర్లు, ఎంపిక చేసిన రైతులు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు హాజరుకానున్నారు.

సాగర్ వైపు ...
కృష్ణమ్మ పరుగులు

- శ్రీశైలం 3 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటి విడుదల
- 512.60 అడుగులకు చేరిన సాగర్ జలాశయానికి మట్టం
- 878.90 అడుగులకు శ్రీశైలం జలాశయం నీటిమట్టం



నవతెలంగాణ-నాగార్జున సాగర్

ఎగువ కృష్ణనది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుండడంతో ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు నిండి జలకళను సంతరించుకున్నాయి. సోమవారం సాయంత్రానికి జూరాల నుంచి 3,07,436 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 1,48,599 క్యూసెక్కులు మొత్తం 4,51,080 క్యూసెక్కుల భారీ వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు వచ్చి చేరుతుంది. శ్రీశైలం డ్యాం గేట్లను ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు చేతుల మీదుగా నేడు క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేయాల్సి ఉండగా అనుకోని రీతిలో భారీ వరద రావడంతో అప్రమత్తమైన అధికారులు సోమవారం గేట్లను ఎత్తి నీటిని దిగకూడదు చేశారు.. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 878.90 అడుగుల వద్ద నీరు నిల్వవుంది.179.1850 టిఎంసిల నీటి నిల్వ కు చేరుకుంది. దీంతో డ్యామ్ అధికారులు 3 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 76,056 క్యూసెక్కులు,ప్రధాన జలవిద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేపడుతూ 63,133 క్యూసెక్కులు మొత్తం 1,63,689 క్యూసెక్కుల వరద నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వదులుతుండడంతో సాగర్ జలాశయం నీటిమట్టం క్రమేణ పెరుగుతుంది.దీనితో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 512.50 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 135.7826 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి కాలువ ద్వారా 5944 క్యూసెక్కుల నీటిని, ఎస్.ఎల్.బి.సి ద్వారా 800 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం,ఎడమ కాలువ,లోలెవల్ కెనాల్ ద్వారా ఎలాంటి నీటి విడుదల లేదు. జలాశయం నుండి మొత్తం 6734 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

శిధిలావస్థలో ..
మండల వ్యవసాయ శాఖ కార్యాలయం

- భయాందోళనలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు

నవతెలంగాణ-చండూరు



మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అధికారులు, సిబ్బంది భయాందోళనలో విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కార్యాలయంలో మొత్తం 8మంది విధులు నిర్వవిానస్తున్నారం. కార్యాలయం లోపలి భాగం పూర్తిగా కుంగిపోయి పాములు, తేళ్లకు ఆవాసంగా మారింది. బునాది, మెట్టు పూర్తిగా కుంగిపోయి పగుళ్ల పట్టాయి. ఎప్పుడు కూలుతుందోనని భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయం ప క్కన ఉన్న గృహ నిర్మాణశాఖ భవనంలో వ్యవసాయశాఖ కార్యాలయా న్ని నిర్వహిస్తున్నారు. సొంతభవనం లేకపోయినా ఉన్న భవనాన్ని మర మ్మతులు చేపట్టాలని విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

రూ.41,236 ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారి రుబ్బెన్ వైద్యం కోసం సహాయం కోరగా మండలానికి చెందిన ఆపద్బాంధవ్ ఫౌండేషన్ వారు వెంటనే స్పందించి వాట్సాప్ స్టేటస్ ద్వారా రూ.41,236 జమ చేసి నల్లగొండ పట్టణ వన్‌టౌన్ సిఐ రాజ శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆ బాధిత కుటుంబానికి సోమవారం అ ం ద జే శా ర ు. ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్ మాట్లాడుతూ రుబ్బెన్ వైద్యం కోసం సహాయం ప్రతి ఒక్కరికి ఆపద్బాంధవ్ ఫౌండేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పొట్టపంగ గణేష్ (సంజు), జనరల్ సెక్రెటరీ జక్కల స్వప్న, జాయింట్ సెక్రెటరీ బాజా అరుణ్, ట్రెజరర్ రామోజీ శ్రీకాంత్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దూదిమెట్ల సాయి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ మేడి హరికృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్, రిషి, శ్రీను, అంజిబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఈత కోసం, చేపల వేట కోసం నదిలోకి వెళ్లొద్దు
- ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



శ్రీశైలం ప్రాజెక్టుకుపై నుండి వరద ఉధృతి కొనసాగుతుండడం, రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువలో ఉన్న దృష్ట్యా శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు రేడియల్ క్రస్ట్ గేట్లను తెరిచి నీటిని దిగువకు వదులుతున్నందున జిల్లాలోని కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారుల సమాచారం మేరకు శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ నీటి సామర్థ్యం 215.8070 టిఎంసీలకు గాను, సోమవారం ఉదయం 10 గంటలకు 177.1490 టీఎంసీలకు చేరుకుందని, ఇదే సమాయనికి పైనుండి ప్రాజెక్టుకు 4,37, 680 క్యూసెక్కుల నీరు వస్తుందని, రిజర్వాయర్ 30వ తేదీ ఎప్పుడైనా పూర్తిస్థాయి కి చేరుకుంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని సోమవారమే శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు శ్రీశైలం ప్రాజక్ట్ రేడియేల్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు ఆయన తెలిపారు. అందువల్ల నల్గొండ జిల్లాలోని కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా నాగర్జున సాగర్ ప్రాజక్ట్ తిరుగు జలాలు నిలిచే ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలతో పాటు,నది పరివాక ప్రాంత ప్రజలెవ్వరు ఈత కోసం,బట్టలు ఉతికేందుకు నదిలోకి వెళ్ళవద్దని, అలాగే మత్స్యకారులు చేపలు పట్టేందుకు నదిలోకి వెళ్ళకూడదని, పశువులను సైతం నదిలోకి తీసుకు వెళ్లడం, నది దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.నది పరివాహక ప్రాంత మండలాల, గ్రామాల అధికారులందరూ ముందు జాగ్రత్త చర్యగా ప్రజలను అప్రమత్తం చేయాలని ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని, ఈ విషయమై సంబంధిత గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రంగస్థలం నటులకు
ప్రేక్షకుల చప్పట్లు అవార్డులతో సమానం

- ప్రముఖ సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞశర్మ

నవతెలంగాణ-మిర్యాలగూడ



రంగ స్థలం నటులకు పేక్షకులకు చెప్పట్లే వెలకట్టలేనిదని, అవి అవార్డుతో సమానమని ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞశర్మ అన్నారు. త్యాగరాయ గానసభలో శివాని ఆర్ట్స్ పద్య...సాంఘిక నాటికలకు కళాకారులు మిర్యాలగూడ కు చెందిన నాటక రంగంలో విశేష కృషి చేసిన కళాకారులు పులి కృష్ణమూర్తి శర్మ, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మలను శివాని ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధునిక యుగంలో యువత కంప్యూటర్‌కే పరిమితమైనటువంటి ఈ రోజులలో చలనచిత్రాలే కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. అటువంటిది నేటి యువతలో రంగస్థలం నాటికలపై ఏమాత్రం అవగాహన ఉండదన్నారు. వాటిని అధిగమిస్తూ రంగస్థలం నాటికలను ప్రదర్శించి తెలంగాణ రాష్ట్రానికే చక్కటి గుర్తింపును అందించిన మిర్యాలగూడ కళాకారులను సన్మానించడం అభినందనీయమన్నారు. అనేక గౌరవ పురస్కారాలు అవార్డులను పొందిన రంగస్థలం కళాకారులు ఆంధ్ర రాష్ట్రానికి ఏమాత్రం తీసిపోకుండా తెలంగాణ రాష్ట్రానికి కూడా పేరు ప్రఖ్యాతలను అందించినటువంటి పులి కృష్ణ మూర్తి శర్మ ఉల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మలను సన్మానించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమానికి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి శ్రీమతి లీలావతి, శివాని వ్యవస్థాపక అధ్యక్షులు బావనపల్లి పరమేష్, తడకమళ్ళ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

నిద్ర మత్తులో రైతు బజార్ సూపర్‌వైజర్

- లోపించిన పారిశుధ్యం...
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



అసలే వర్షాకాలం... మిర్యాలగూడ పట్టణంలో పారిశుద్ధం అస్తవ్యస్తం... దోమలు ఈగలు పందులు వ్యాప్తి చెందుతూ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ఇలాంటి సమయంలో పారిశుధాన్ని మెరుగుపరచాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారు. పరిశుభ్రత పట్ల జాగ్రత్త ఉండాల్సిన అధికారులే నిర్లక్ష్య నిద్ర వ్యవస్థలో జోగుతున్నారు. దీనికి నిదర్శనం సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతుబజార్లో ఓ అధికారి వ్యవహార తీరు అద్దం పడుతుంది.

మిర్యాలగూడ పట్టణ నడిబొడ్డులో ఉన్న రైతు బజార్లో చెత్తాచెదారంతో పాటు కుళ్లిపోయిన కూరగాయలతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. రైతు బజారుకు రోజుకు వేలాదిమంది వచ్చి కూరగాయలను కొనుగోలు చేసి వెళ్తుంటారు. రైతు బజార్లో పరిశుభ్రత పాటించాల్సిన సూపర్‌వైజర్ సోమవారం తన కార్యాలయంలో గాఢ నిద్రలో కాలం వెల్లదీశారు. ప్రతిరోజు ఇదే తరహాలో సదురు అధికారి వ్యవహరిస్తుండడంతో రైతు బజార్‌లోని కూరగాయల విక్రయదారులతోపాటు వినియోగదారులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం తన కార్యాలయంలో నిద్రపోతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పట్టణ ప్రజలు అధికారులు తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఇలాంటి అధికారులు ఉండడం వల్లనే పారిశుద్ధ్యం మరుగునపడి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ అధికారి తీరు పట్ల ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



పైప్‌లైన్ లీకేజీ

- వృథాగా నీరు

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ ప్రధాన రహదారిపై నివాస గృహాల ముందు వాటర్ పైప్ లైన్ లీకేజీ కావడంతో కాలనీవాసులు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు మూడు నెలల క్రితం ఒక ప్రైవేటు నెట్వర్క్ కేబుల్ వర్క్ చేసిన వారు ఈ ప్రధాన రహదారి పక్కనుండి మిషనరీతో భూమి లోపల నుండి కేబుల్ వేయడంతో వాటర్ పైప్ లైన్ పగిలిపోయి వాటర్ లీకేజీ జరుగుతుందని, అప్పటినుండి ఇళ్లలోకి కూడా సరిగా నీళ్లు రావడంలేదని పలువురు కాలనీవాసులు తెలియజేశారు. పైపులైన్ పట్ల జాగ్రత్తలు తీసుకోకుండా కేబుల్ వర్క్ వారికి గ్రామపంచాయతీ అధికారులు అనుమతి ఇవ్వడంతోనే ఇలా జరిగిందని, నెలల తరబడి పైప్ లైన్ లీకేజీ అయి రోడ్డుపై వాటర్ పోతున్నప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు కాలనీవాసులు, అక్కడి నివాస గృహాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పైప్ లైన్ లీకేజీలతో నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే పైప్ లైన్ లీకేజీని బాగు చేయించి ఎవరికి ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

నత్తనడకన ఆస్పత్రి భవన నిర్మాణ పనులు

- నిర్మాణం లో వున్న పెద్దవూర ఆసుపత్రి భవనం
- శిథిలావస్థలో పాతభవనం
- స్లాబు పెచ్చులూడిపడుతున్న వైనం
- వర్షం వస్తే గోడలకు విద్యుత్ షాక్
- కనీస సదుపాయాలు కరువు

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి పైకి రంగులతో కనబడుతున్నా లోపల మాత్రం కూలిపోయి, ఇనుప ఊచలు తేలి పైన పటారం లోన లోటారం అన్న చందంగా ఉంది ఈ ఆస్పత్రి దుస్థితి. 1994 లో అప్పటి వ్యవసాయ శాఖమంత్రి కుందూరు జానారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. 10 ఏండ్ల కింద చిన్న మరమ్మతులు చేపట్టారు.ఆ తరువాత 4 ఏండ్ల కింద మరమ్మతులకు 3 లక్షలు కేటాయించారు. ఆస్పత్రిలో చేసే పనిఎక్కువ ఉన్నందున టెండర్లు రాక పనులు ఆగిపోయాయి. అప్పటినుంచి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దీంతోస్లాబు పెచ్చులు ఊడి పడుతుండడంతో గదులలోకి వెళ్లాలంటేనే వైద్యులు, సిబ్బంది జంకుతున్నారు. వర్షం వస్తే ఆస్పత్రి గోడలకు షాక్ వస్తుంది. దీంతో సిబ్బంది భయం,భయంగా డ్యూటీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.



నత్త నడకన సాగుతున్న నూతన ఆస్పత్రిభవన నిర్మాణ పనులు

-పెచ్చులూడుతున్న స్లాబు

ప్రభుత్వాస్పత్రిలో మొత్తం లాబ్,వ్యాక్సినేషన్,ఫార్మాసి,కంప్యూటర్, డెలివరీ రూమ్,డాక్టర్ గది,పి హెచ్ఎన్, యుడిసి వుండే మొత్తం 08 గదులు,ఒక వరండా ఉన్నాయి. ఇందులో యుడిసి పూర్తిగా కూలిపోయింది.లాబ్, వ్యాక్సినేషన్ గదులు 80 శాతం శిథిలవస్థకు చేరుకున్నాయి. వర్షం వస్తే వరండా మొత్తం నీళ్లతోనే నిండిపోతుంది. వర్షపు నీళ్ల కరెంటు మీటరు లోనుంచి కారి గోడలకు విద్యుత్ వస్తుంది.భవనం స్లాబులు అనేక చోట్ల పెచ్చులూడి రాడ్లు బయటపడి ప్రమాదకరంగా ఉంది.

-నిర్మాణానికి, 1.50 కోట్లు

రెండేళ్ల క్రితం 1.50 కోట్లు మంజూరు కావడంతో కొత్త భవన నిర్మాణ పనులు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మొదట్లో పనులు నిధానంగా జరిగినా ఆ తరువాత ఊపందుకున్నాయి. మళ్లీ కొన్నాళ్ళుగా నత్తనడకన జరుగుతున్నాయి.మార్చి నెలాఖరువరకు పనులు పూర్తి కావలసి ఉండగా ఇప్పటివరకు 50శాతానికి మించి పనులు పూర్తి కాలేదు. పాత భవనం వున్నా అక్కడ ఎలాంటి వసతులు లేవు. కనీసం రోగులు ట్యాబ్లెట్ వేసుకోవాలన్నా తాగేందుకు నీళ్ల కూడా లేవంటే ఆసపత్రి పరిస్థితి ఎలా ఉంతో అర్థం చేసుకోవచ్చు.

ఆస్పత్రిలో సరైన వసతులు, సౌకర్యాలు లేక ఒక డాక్టర్ ఇద్దరు స్టాఫ్ నర్సులు 20 మంది సిబ్బంది ఉండగా చాలీచాలని ఇరుకు గదుల్లోనే ఇబ్బందులు పడుతూ నాణ్యమైన చికిత్సలు అందించలేక పోతున్నారు. అయినా నూతన భవన నిర్మాణ పనులు మాత్రం నిదానంగా సాగుతున్నాయి.



ఇనుప ఊచలు తేలి ప్రమాదంగా వున్న ఆస్పత్రి

ఆగస్టు నాటికైనా మొదటి దశ పనులు పూర్తి చేస్తే మిగతా హంగులు ఏర్పాటు చేసుకునేందుకు మరో 3 నెలలు పడుతుందని వైద్యశాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు భావించి పనుల వేగం పెంచేందుకు ఇటీవల కాలం సమీక్ష సమావేశం నిర్వహించారు. కానీ నిర్మాణం పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలా పనులు సాగుతున్నాయి. ఇంకా మరో ఏడాదైనా పూర్తి కానీ పరిస్థితి లో వుంది.పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతుందని మండల ప్రజల్లో చర్చ జరుగుతుంది.ఇప్పటికైనాఆస్పత్రి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | జులై 30, 2024 | www.navatelangana.com

పీఏసీఎస్ సీఈఓ సస్పెండ్

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని పాలే అన్నారం పీఏసీఎస్ సీఈవో సాకి వెంకటేశ్వర్లను ఆ సంఘం సభ్యులు సస్పెండ్ చేశారని ఆ సంఘం చైర్మెన్ కొండ సైదయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. సంఘంలోని సభ్యులు 12 మంది కాగా పదిమంది సభ్యులతో ఏకగ్రీవ తీర్మాణం చేసి సీఈఓను తొలగిస్తున్నట్లు సభ్యులు తెలిపారన్నారు. సంఘం సీఈవో 7వతరగతి వరకు చిలుకూరు జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో చదివి ఆ తరువాత పదోతరగతి హుజూర్నగర్ మండలం కరక్కాయల గూడెం గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదివారని తెలిపారు. ఈ రెండు వేరు వేరు చోట్ల చదవడం, వేర్వేరు డేట్ఆఫ్ బర్త్‌లు నమోదు కావడం అతను ఉద్దేశపూర్వకంగానే డేటాఫ్ బర్త్ తక్కువ వయస్సు నమోదు చేసుకొని 2018వ సంవత్సరంలో పదవీ విరమణ పొందాల్సిఉండగా అతను ఇంకా ఉద్యోగం చేస్తున్నారన్నారు. ఈ విషయం తెలుసుకొని పైస్థాయి పీఏసీఎస్ అధికారులు విచారణ చేయగా నిజాలు బయటపడ్డాయన్నారు. అనంతరం సంఘం పూర్తిస్థాయి బాధ్యతలను తాత్కాలిక సీఈఓగా సంఘంలో పనిచేస్తున్న గంగ్ర పూర్ణయ్యకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-మఠంపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో రైతురుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలవుతున్నా విధివిధానాల పేరిట రైతుల ఖాతాలో జమ చేయాల్సిన రైతు రుణమాఫీ డబ్బులను జాప్యం చేయడం అన్యాయమని ఆయన అన్నారు. లక్ష రుణమాఫీ కొంతమందికి మాత్రమే జమ అయినాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సయ్యద్ రస్ మియా, కంటు కోటయ్య, పొడిచెట్టి రాము, దాట్ల వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

అసెంబ్లీలో మాటల యుద్ధం..

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- మంత్రి కోమటిరెడ్డి తనపై తీవ్ర ఆరోపణలు చేశారన్న జగదీశ్ రెడ్డి
- నిరూపించకపోతే ముక్కు నేలకు రాసి రాజీనామా చేయాలని సవాల్
- జగదీశ్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన కోమటిరెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ల మధ్య మాటల యుద్ధం జరిగింది. సోమవారం అసెంబ్లీలో జరిగిన విద్యుత్ పద్దులపై జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలను ఎత్తి చూపుతుండగా, సీఎం రేవంత్ రెడ్డి కలగజేసుకున్నారు.చర్లపల్లి జైల్లో ఉన్నాననే భ్రమతో జగదీశ్ రెడ్డి మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా జగదీశ్ రెడ్డి వ్యక్తిగత విషయాలను సభలో ప్రస్తావించారు. జగదీశ్ రెడ్డి హత్య కేసుల్లో నిందితుడు అని రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు ఆరోపించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి సీఎం, మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. తాను హత్య కేసుల్లో నిందితుడినని నిరూపిస్తే ఇదే సభలో ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. నిరూపించక పోతే ఇదే సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి కోమటిరెడ్డి లు ముక్కు నేలకు రాసి, పదవులకు రాజీనామా చేస్తారా అని జగదీశ్ రెడ్డి సవాల్ విసిరారు.రేవంత్ రెడ్డికి జైలు జీవితం గుర్తు వస్తున్నట్లుందని మళ్లీ అక్కడికే వెళ్లాలని అనుకుంటున్నాడేమో అంటూనే తనకు కూడా చంచల్‌గూడ జైలు జీవితం గుర్తుందని తెలంగాణ ఉద్యమం కోసం జైలుకు పోయామని చెప్పుకుంటూ వచ్చారు.అదేవిధంగా రేవంత్ రెడ్డికి చర్లపల్లినే గుర్తు ఉంటదని మళ్లీ గుర్తు చేసుకంటున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు తనపై చేసిన ఆరోపణలలో ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.గతంలో ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే తనపై ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. ఈ మూడింటిలో కోర్టు నిర్దోషిగా తేల్చిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమం కేసులు తప్ప తనపై మరే ఇతర కేసులు లేవని పేర్కొన్నారు. పెట్రోల్ బంక్‌లో దొంగతనం కేసు, మిర్యాలగూడ కేసులు ఉన్నాయని కోమటిరెడ్డి అంటున్నారని వాళ్ల చెప్పిన కేసులపై హౌస్ కమిటీ వేయాలని నిజమని తేలితే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని నిరూపించకపోతే సీఎం, మంత్రి కూడా ముక్కునేలకు రాసి రాజీనామా చేయాలని జగదీప్ రెడ్డి సవాల్ విసిరారు.

సవాల్‌ను స్వీకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి....

జగదీశ్ రెడ్డి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. జగదీశ్ రెడ్డి గతంలో హత్య కేసులో నిందితుడని ఆరోపించారు.కొన్ని సంవత్సరాలు ఆయన ఈ కేసులో కోర్టు చుట్టూ తిరిగారని విమర్శించారు. అదేవిధంగా ఆనాటి శాసన సభ్యులు కు చెందిన పెట్రోల్ బంకు లో దొంగతనం కేసులోనూ నిందితుడే అని ఆయన ఆరోపించారు.ఈ కేసులకు సంబంధించిన రిపోర్ట్స్ ను నల్గొండ ఎస్పీ ఆఫీస్ నుండి తెప్పించుకోవాలని లేకపోతే కోర్టు రికార్డ్ పరిశీలించిన నిజానిజాలు తెలుస్తాయని పేర్కొన్నారు. జగదీశ్ రెడ్డి సవాల్ ను తాను స్వీకరిస్తున్నానని తెలిపారు. జగదీష్ రెడ్డి పై తాను చేసిన ఆరోపణలు నిరూపించక పోతే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ఆయన సవాల్ విసిరారు.ఇరువురి మధ్య జరిగిన మాటల యుద్ధం ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి.



సాగర్ నీటిని విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు

నవతెలంగాణ-మునగాల

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు వెంటనే నీటిని విడుదల చేయాల నుంచి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కిరేణి ఎత్తిపోతల చైర్మెన్ మేదరమెట్ల వెంకటేశ్వర రావు కోరారు. సోమవారం కొక్కిరేణిలో రైతు సంఘం సమావేశం నిర్వహించి మాట్లాడారు. వరి పంటల సాగుకు అనువైన కార్తెలు దాటి పోతున్నాయని గుర్తుచేశారు. ఫలితంగా పంటలు దిగుబడులు తగ్గే అవకాశం వుందన్నారు. కనీసం పెట్టుబడులైన దక్కకపోతే రైతులు దివాళాతీసే పరిస్థితి దాపురిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది కూడా కాల్వకు నీటి విడుదల లేక పోవటంతో రైతులు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. ఎడమకాల్వపై వున్న ఎత్తి పోతలకు తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని సూచించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో అంతర్భాగ మైన ఎత్తిపోతల పథకాలు అధ్వాన్నంగా వున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని మరమ్మతులు నిర్వహించే విధంగా ఆదేశించాలని సూచించారు. రైతు శంభయ్య అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, రైతు సంఘం నాయకులు ఎం.సైదులు, లింగయ్య, వెంకన్న, బ్రహ్మం, సైదులు, గురు మూర్తి, శేషగిరి, హుస్సేన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం.2ను రద్దు చేయాలి

ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాక లింగమల్లి యాదవ్

నవతెలంగాణ-నాగారం

జీవో నెం.2ను రద్దు చేయాలని ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాక లింగమల్లి యాదవ్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 317 జీవోపై వేసిన క్యాబినెట్ కమిటీ నిర్ణయాలను అనుసరిస్తూ టీచర్స్ ద్వారా స్వీకరించిన ప్రతి అప్పీల్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఆర్సిని వెంటనే ప్రకటించాలని కోరారు. అన్ని పాఠశాలల్లో స్కావెంజర్ నియమించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. విద్యారంగానికి బడ్జెట్లో 7శాతం కేటాయించాలని వాటిని సవరిస్తూ 20 నుంచి 25శాతం బడ్జెట్ను కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఉపేందర్, రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కోశాధికారి జనార్ధన్ కార్యదర్శి సాంబయ్య శంకర్ కార్యవర్గ సభ్యులు బాబు సుధాకర్ నాగయ్య శ్రీనివాసులు సురేష్ సాయినాథ్ సైదులు విజయ్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన ఆత్కూరి హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన దశదినకర్మ కార్యక్రమాలకు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు కాసాని వెంకటేశ్వర్లు సోమవారం రూ.10వేలు సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు శ్రీనివాసరావు, సైదులు, తెల్ల గోర్ల కొండ, వీరాంజనేయులు ఉన్నారు.

పేదల ఆశలను నీరుగార్చిన బడ్జెట్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు కార్మికులకు రైతులకు ఏమాత్రం కూడా ఉపయోగకరంగా లేదని, పేదల ఆశలను నీరుగార్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు సోమవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తామని దేశానికి వెన్నుముకైన రైతును రాజుల ను చేస్తామని వారి ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని పలు సభలలో చెప్పిన మాట బడ్జెట్లో ప్రతిబింబించలేదన్నారు. గ్రామాలలో విజృంభిస్తున్న విష జ్వరాలను ప్రభుత్వం అరికట్టాలని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులను కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఎల్లావుల రాములు మూడెం ధనరాజు రెడ్డి సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు కంబాల శ్రీనివాస్ కొప్పోజు సూర్యనారాయణ కందుల వెంకటేశ్వర్లు వై రమేష్ దొంతగాని సత్యనారాయణ జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పెన్షన్ మంజూరు

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని వితంతువులకు సోమవారం సామాజిక కార్యకర్త గంధం సైదులు పెన్షన్ అందించారు. ఇటీవల గ్రామానికి చెందిన కొంతమంది వయో వృద్ధులు అనారోగ్యంతో మృతి చెందారు. అసరా పెంక్షన్ పొందుతూ మృతి చెందడంతో వారి స్థానంలో భార్యలకు అందించే విధంగా కృషి చేసినట్లు చెప్పారు. పెంక్షన్ మంజూరు చేయించిన సైదులును అభినందించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణ పరిధిలోని శ్రీమన్నారాయణ కాలనీ బీసీ హాస్టల్ సమీపంలో గుర్తుతెలియని మృతదేహాన్ని సోమవారం పోలీసులకు గుర్తించారు. టౌన్ సిఐ రాము తెలిపిన వివరాల ప్రకారం మృతుని వయస్సు 50 నుండి 55 సంవత్సరాలు ఉంటుందని, ఒంటిపై చొక్కా కూడా లేదని తెలిపారు. గుర్తుతెలియని మృతదేహం లభించినట్లు కేసు నమోదు చేసుకుని. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు టౌన్ పోలీస్ స్టేషన్ సంప్రదించాలని కోరారు.

లచ్చా నాయక్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బానోత్ యాకూబ్ నాయక్ తండ్రి లచ్చా నాయక్ అనారోగ్యం తో మృతి చెందడం తో వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢసంతాపాన్ని తెలియజేసిన తిరుమలగిరి మాజి ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ మరియు బర్ల వెంకన్న, మొదేపు వీరన్న, నాని, లకావత్ శ్రీను,తదితరులు సంతాపాన్ని తెలిపారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన రాపోల్లాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబుగౌడ్ రాపోల్లాల్ దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. అనంతరం బుచ్చిబాబు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం ఆర్థిక సహాయం చేసినట్టు తెలిపారు. నివాళులర్పించిన వారిలో సాయిలు మహంకాళి ఆంజనేయులు చారి పాల్గొన్నారు.

శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలి

- బడ్జెట్ లో 5 శాతం నిధులు కేటాయించాలి
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్



నవతెలంగాణ-సూర్యాపేట

వికలాంగుల ఉద్యోగ నియామకాలల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించి వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డ్ లో అధ్యక్షులు ఏ లింగన్న అధ్యక్షతన జరిగిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా 3 వ మహాసభలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల కోసం ఉద్యమం చేస్తమని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిధుల పర్యవేక్షణ చేయడంలో వికలాంగుల సంక్షేమ శాఖ విఫలం చెందుతుందని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడించిందన్నారు. వికలాంగుల పెన్షన్ నిధులను ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి అనేక పథకాల ప్రచారానికి వినియోగిస్తున్నారన్నారు. జమ్మూకాశ్మీర్, గోవా, బీహార్ రాష్ట్రాలలో 2.83 కోట్లు ప్రభుత్వ ప్రచారం కోసం వినియోగించారని దీన్ని కాగ్ నివేదిక వెల్లడించిందని తెలిపారు. ప్రపంచ జనాభాలో 16శాతం మంది వికలాంగులు ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందన్నారు. డిపార్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ పర్సన్ విత్ డిజేబులిటీ 2021- 22 వార్షిక రిపోర్ట్ ప్రకారం 67,09,894 మందికి యూడిఐడి కార్డులు జారీచేసిందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా 1,74,25,094 మందికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ అయితే 67.09 లక్షల మందికి యూడిఐడి కార్డులు జారీ చేసినారని వివరించారు. పాఠశాలలకు వెళుతున్న వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించేందుకు ప్రతి ఐదేండ్లకు ఒకసారి సర్వే చేయాలని 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 17(ఏ) పేర్కొందన్నారు.కానీ దేశంలో ఎక్కడా కూడా ఇటువంటి సర్వేలు చేయడం లేదన్నారు. గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశా వర్కర్ల ద్వారా వికలాంగుల వివరాలను గ్రామ స్థాయిలో సేకరిస్తే వికలాంగుల సమగ్ర సమాచారం సేకరించాలని డిమాండ్ చేశారు.2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలులో లోపం ఉందని పేర్కొన్నారు. దీనిపై సుప్రీం కోర్ట్ చెప్పిన కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. 2011నుండి కేంద్ర ప్రభుత్వం పెన్షన్ లలో 300 రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, 300రూపాయలతో ఎట్లా బ్రతుకుతారని ఆయన ప్రశ్నించారు. ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం చేశాయని విమర్శించారు. 5 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం లెక్కల ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. తెలంగాణ దిశబ్లెడ్ స్టడీ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగులున్నారని చెప్పారు. రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. పెన్షన్ 6000 పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం, నామినేటెడ్ పదవులలో రిజర్వేషన్స్ అమలు కోసం అసెంబ్లీలో చట్టం చేయలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు ఏ లింగన్న, కార్యదర్శి వి వెంకన్న, జిల్లా నాయకులు చిన్నపంగి నర్సయ్య,అర్షియా,కృష్ణ,వీరమళ్లు, బిక్షపతి, వనిత, నర్సిరెడ్డి, కిరణ్, గోపి, సంతోష్, రామ్ కుమార్, నరసయ్య, శ్రీనివాస్,బి సంతోష్ కుమార్ జక్కా వెంకన్న, దాసరి శ్రీను, వెంకట్,నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-గరిడేపల్లి

కార్మికవర్గ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే.. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం ప్రజాస్వామ్య హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాటాలు చేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామ సమీపంలోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ సంస్థల విధానాల వల్ల చిన్న మధ్యతరగతి పరిశ్రమల యాజమాన్యాలు మరియు వేలాది మంది ఉద్యోగులు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ప్రజల హక్కులను కాలరాస్తున్నారనీ కోట్లాదిమంది శ్రామికులు తమ ఉపాధిని కోల్పోయి దేశంలో కోట్లాది కుటుంబాలు అర్ధాకలతో అలమటిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేషన్ శక్తులకు అనుకూలంగా తయారుచేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని వారన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, సంఘటిత అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు అన్నారు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు పని భద్రత అంగన్వాడి ఆశ ఐకెపి వివో ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లుఆటో కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయాలని వారన్నారు. గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులను పర్మిట్ చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపికార్పొరేట్ విధానాలు మతోన్మాద విధానాల ప్రమాదాన్ని వ్యతిరేకిస్తూ మరిన్ని సమరశీల ఐక్య పోరాటాలకు సమర్థం కావాలని వారు అన్నారు. ఈ యొక్క సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు యాగలక్ష్మి శీలం శ్రీను ఎస్ రాధాకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్. అనంత ప్రకాష్ వట్టెపు సైదులు. ఎం ముత్యాలు షేక్ రన్మియా రామ్మూర్తి. జి సత్యం బాలకృష్ణ కొండ సైదులు నాగరాజు ముత్తయ్య కే శ్రీను రావుల వెంకన్న పాల్గొన్నారు.

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ ప్రతులు దహనం



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు బడ్జెట్ నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో మండలంలోని మండలం కందగట్ల గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి ఆర్థిక నిర్మల సీతారామన్ బడ్జెట్లో వికలాంగులకు నిరాశను మిగిల్చితే రాష్ట్రంలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్లో వికలాంగులకు భరోసా లేకుండా చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదో వికలాంగుల సమాజానికి సమాధానం చెప్పాలని ,బడ్జెట్ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ సవరించి 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య, బాబు, గుంట శివకుమార్, గోగుల పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన



నవతెలంగాణ-తుంగతుర్తి

తమ తండాకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం వరి నాట్లు వేసి రావులపల్లి ఆవాస గ్రామం చౌవుల్లతండ గిరిజనులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే ఉన్న రోడ్డు బురదతో చిత్తడిగా మారుతుందన్నారు. దీంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే వాహనాలు సైతం బురదలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ఈ విషయాన్ని గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా సమస్యను పరిష్కరించలేదని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి గిరిజన తండాకు రోడ్డు సౌకర్యము కల్పించాలని కోరారు.



నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-నాగారం

ఎస్సారెస్పీ కాలువల ద్వారా వెంటనే ప్రభుత్వ అధికారులు నీటిని విడుదల చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు నార్లు పోసుకొని నెలరోజులు గడుస్తున్న నేటికీ వర్షాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే నీటిని విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని సూచించారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) తరవున భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు నిర్మల మారయ్య కండే బిక్షం పద్మ స్వరూప అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలకురి నాగరాజు కోరారు. సోమవారం పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆగస్టు 6న జరిగే దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేపడతామని చెప్పి నేటికీ పది సంవత్సరాలు గడుస్తున్నా చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. ఢిల్లీలో జరిగే దీక్షకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంపల్లి శ్రీను,సీనియర్ నాయకులు గంధం రంగయ్య ,కంపాటి శ్రీను,చీమ శ్రీను, సిద్దెల రాంబాబు, పోలంపల్లి రామారావు, లాజర్,మంద రాజు మాతంగి నరేష్,కర్ల తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుక ఎర్రజెండా

- సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-కోదాడరూరల్

పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా పార్టీ అని సీపీఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను పన్నుల పేరుతో దోచుకు తింటున్నాయని, రైతులను శ్రామిక వర్గాలను అణిచివేతకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు కమ్యూనిస్టులం ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. అనంతగిరి మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తినేని హనుమంతరావు ,మేకల శ్రీనివాసరావు, అనంతగిరి, మొగలాయి కోట, బొజ్జగూడెం తండా ,శాంతి నగర్ ,కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

జైన మందిర్ మేనేజర్‌కి గ్రామస్తుల వీడ్కోలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జైన మందిరం ఆవరణలో సుదీర్ఘంగా 20 సంవత్సరాలు జైన మందిరం మేనేజర్‌గా పనిచేసిన నరేంద్ర శర్మకి కోలనుపాక గ్రామ ప్రముఖులు శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. నరేంద్ర శర్మ జైన్ మందిర్‌కు, గ్రామానికి ఏనలేని కృషి చేశాడని మాజీ సర్పంచ్ మొత్కూరి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య అన్నారు. నరేంద్ర శర్మ జీ కి వీడ్కోలు పలికారు. క్రొత్తగా వచ్చిన మేనేజర్ జైప్రకాశ్ జైన్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆరె మల్లేశం, వీరస్వామి, నరసింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి అమరుల యాది చైతన్య యాత్ర

- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 2న బొల్లగాని పుల్లయ్య 36వ వర్ధంతి నుండి 18న సర్వాయి పాపన్న 374వ జయంతి వరకు అమరుల యాది పేరుతో గీతన్నల చైతన్య యాత్ర రాష్ట్ర వ్యాపితంగా నిర్వహిస్తున్నామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, జిల్లా నాయకులు పులి బిక్షం తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వారు విలేఖర్లతో మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా సభలు, సమావేశాలు జరిపి అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలుపాలని, బైక్ ర్యాలీలు, క్రీడలు, ఆటల పోటీలు, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, పాటల పోటీలు, వ్యాస రచన పోటీలు, రోగులకు పండ్లు పంపిణీ తదితర కార్యమాలు నిర్వహించాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

అభివృద్ధి, సంక్షేమానికి మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

గ్రామస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఇంకా మెరుగైన సేవలు అందించడానికి అధ్యయనాలు తోడ్పడుతాయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్ తెలిపారు. సోమవారం సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ సంబంధించి 24 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు గ్రామ సందర్శన కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేయబడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. గ్రామాలలో ప్రజలకు మరింత చేరువగా, వేగంగా అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఇలాంటి అధ్యయన కార్యక్రమాలు చాలా ఉపకరిస్తాయని అన్నారు. సోమవారం నుండి ఆగస్టు 2వ తేదీ వరకు ఐదు రోజులపాటు జిల్లాలోని తుర్కపల్లి మండలం ధర్మారం, రాజపేట మండలం దూది వెంకటాపురం, యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్, మోట కొండూరు మండలం వరటూరు, రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామాలలో గ్రామానికి



ఐదుగురు సభ్యులు చొప్పున ఐదు రోజులపాటు క్షేత్రస్థాయిలో అధ్యయనాన్ని కొనసాగిస్తుందనారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఐదు రోజులపాటు సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ అధికారులు అధ్యయనం చేస్తారనీ, గ్రామ పంచాయితీ, పౌర-కేంద్రీకృత విలువలను పెంపొందించడంపై, సామాజిక, గ్రామీణ సమాజ గతిశీలతను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవడం, సాధారణ వ్యాధులను విశ్లేషించడానికి, వాటిపై గ్రామస్తులలో అవగాహన చేపట్టడం ఇందులో భాగం అన్నారు. విభిన్న గ్రామీణ సంస్కృతి, జనాభా, వారి జీవనోపాధుల విషయాలు తెలుసుకోవడం జరుగుతుందనారు. గ్రామీణ పాలనపై సమగ్ర దృక్పథాన్ని పెంపొందించడం, కలుపుగోలుతనం, సుస్థిరత, సమాజ భాగస్వామ్య సూత్రాలపై ఆచరణ. గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజలు, భూమిలేని కూలీలకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను గుర్తించడం. సామాజిక - ఆర్థిక, రాజకీయ కార్యకలాపాలలో మహిళల భాగస్వామ్య స్థాయిని గుర్తించి వివరించడం. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వేతర సంస్థల కార్యాచరణ ఫలితంగా ప్రజల జీవన నాణ్యత పరంగా గ్రామంలో సంభవించిన మార్పులను విశ్లేషించడం ఈ అధ్యయనం ఉద్దేశ్యమనారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధి పి వెంకటేశ్వర్లు, జిల్లా భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్, ఎస్.సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, జిల్లా ఎస్.సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార శాఖ అధికారి ప్రవీణ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డిఆర్.డిఓ సురేష్, ఏపిడిలు పాల్గొన్నారు.



అంతరాలు లేని సమాజమే బలరాం ఆశయం

- యూటీఎఫ్ నాయకులు బలరాం సంస్మరణ సభలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

అంతరాలు లేని సమాజ నిర్మాణమే యూటీఎఫ్ నాయకులు బలరాం ఆశయం అని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో జయశ్రీ గార్డెన్స్‌లో యూటీఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా పూర్వ అధ్యక్షులు నల్లబెల్లి బలరాం సంస్మరణ సభ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మిర్యాల దామోదర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం చిత్రపటానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరియు రాష్ట్ర జిల్లా నాయకులు నివాళులు అర్పించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో చేరకముందే ప్రజాతంత్ర ఉద్యమాలలో చురుకుగా పాల్గొని అభ్యుదయ భావాలు గల యూటీఎఫ్‌లో చేరి సంఘ విస్తరణకు తోడ్పడ్డారని, సామాజిక స్పృహతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి తోడ్పడ్డారని సీతారాములు అన్నారు. యూటీఎఫ్ అభివృద్ధి, ఉద్యమ ఆశయాల సాధనలో దీర్ఘకాల క్రియాశీల నాయకుడుగా బలరాం నిలబడ్డారన్నారని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే. జంగయ్య అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నిబద్ధతగల కార్యకర్తగా నాయకుడిగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా తొలితరం ఉద్యమ నిర్మాత మరియు టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి జి.నాగమణి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జాగటి యాకయ్య తొలి తరం యుటిఎఫ్ మాజీ అధ్యక్షులు ఎస్. అంజనేయులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర్ల యాదయ్య టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ లింగ అరుణ యాదాద్రి జిల్లా టాప్రా ఉపాధ్యక్షులు రమేష్ బాబు ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి బొమ్మగాని ముత్యాలు, పజ్జూరు వెంకటరెడ్డి, కంచి రవికుమార్,కోసనం శ్రీనివాసులు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీవీ రమణ రావు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు దోనూరి బుచ్చిరెడ్డి, అవ్వారి గోవర్ధన్ నేత, కందుల మల్లారెడ్డి, పెండెం నాగార్జున, కుకుడాల గోవర్ధన్, పండగ తిరుమలయ్య ఉపేందర్ రెడ్డి, కొండకింది అంజిరెడ్డి, మల్లు వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) జిల్లాస్థాయి ప్లీనరీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేడు జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్లీనరీని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ ప్లీనరీలో చర్చిస్తామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యులు హాజరై ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు.



వర్షానికి నాని కూలిన ఇల్లు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని తుమ్మలగూడెం గ్రామంలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నక్క శ్రీశైలంకు చెందిన పెంకుటిల్లు ఆదివారం కూలిపోయింది. దీంతో నక్క శ్రీశైలం కుటుంబం నిరాశ్రయులయింది. చేనేత కుటుంబానికి చెందిన నక్క శ్రీశైలంను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామానికి చెందిన పల్లెపాటి యాదగిరి పాడి గేదే విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల తమ గేదే విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిందని, గేదె విలువ లక్ష 50 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. వారి కుటుంబానీ ప్రభుత్వం ఆదుకోవాలనీ బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ కోరారు.

ఆగస్టు 10 నుంచి ఆవాజ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి జిల్లా కేంద్రంలో ఆగస్టు 10, 11వ తేదీలలో ఆవాజ్ రాష్ట్రస్థాయి ,విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆవ్వాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం ఆవ్వాన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జైనుద్దీన్, కమిటీ సభ్యులతో కలిసి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఎగ్జిబిషన్ను ప్రారంభిస్తారని అన్నారు. సదస్సులో ఆర్టిఐ మాజీ జాతీయ కమిషనర్ మాడభూషి శ్రీధర్, ప్రముఖ న్యాయాన్నిపుణులు డా మహమ్మద్ రియాజ్, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్, ప్రొఫెసర్ మొహమ్మద్ అన్సారీ హాజరై ప్రసంగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్కే లతీఫ్, ఎండి అజ్మత్ , ఎండి మతీన్, ఎండి ఖలీల్, ఎండి ఫయాజ్, ఎండి చాంద్ భాయ్, ఎండి బాబా, ఎండి అఖిల్, ఎండి అంజద్, ఎండి జాకీర్ ,ఎండి సాజిద్, ఎండి సలీం, ఎస్డి బాబా పాల్గొన్నారు.



ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఆలేరు మండల ముఖ్య నాయకుల సమావేశం, సీపీఐ మండల కార్యదర్శి కనకయ్య అధ్యక్షతన ఆలేరు మండల కేంద్రంలో సోమవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడారు. ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని వసంతులు ఉన్న ప్రాంతమని, 5 మండలాల ప్రజలు ఆలేరుకు ప్రయాణికులు నిత్యం వస్తారని, ఉపాధి అవకాశాలు పెంపొందించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఆలేరు మండలం నాయకులు తెడ్డు ఆంజనేయులు, మహిళా సమాఖ్య మండల నాయకురాలు మాటూరు జానమ్మ సీపీఐ నాయకులు గిరిబోయిన సామి, పోతు ప్రవీణ్, దూడల లింగం, పొన్నబోయిన రవి, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన సబ్ కోర్టును తరలించొద్దు

- అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటకు మంజూరైన సబ్ కోర్టును ఇతర ప్రాంతాలకు తరలిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని అఖిల పక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వివేకానంద పాఠశాల ఆవరణలో సబ్ కోర్టును చౌటుప్పల్‌కు మార్చాలనే ఆలోచన విరమించుకోవాలని, ప్రారంభించి వెంటనే సేవలందించాలని రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ కమిటి అధ్యక్షులు యండి జమీరొద్దిన్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, బిజేపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, సిపిఐ మండల నాయకులు సమ్మయ్య, టిడిపి మండల నాయకులు ఫజల్ బిగ్ మాట్లాడుతూ రామన్నపేట పాత తాలుక, నియోజకవర్గాలుగా వెలుగొంది, ప్రస్తుతం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కొక్కటిగా నియోజకవర్గ స్థాయి కార్యాలయాలు కోల్పోవలసి వస్తుందని, 42 సంవత్సరాలుగా పరిసర మండలాల ప్రజలకు సేవలందిస్తున్న కోర్టులకు అదనపు కేసులు ఉండటంతో సీనియర్ సివిల్ కోర్టు (సబ్ కోర్టు) మంజూరయినదని, దీనికి



రెవిన్యూ శాఖ ఐదు ఎకరాల భూమి కూడా కేటాయించిందన్నారు. తరలిస్తే అఖిలపక్షపార్టీల ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు జల్లెల పెంటయ్య, సాల్వేరు అశోక్, బందెల రాములు, తిరుగుడు మల్లికార్జున్, బొడ్డుపల్లి వెంకటేశం, మామిడి వెంకట్ రెడ్డి, వేమవరపు సుధీర్ బాబు, ఎస్.కే చాంద్, కంభంపాటి శ్రీనివాస్, నకిరెకంటి నరేందర్, అశోక్, యాదాసు లక్ష్మణ్, కందుల హనుమంతు, కూనూరు శ్రీనివాస్, కూరేళ్ళ నర్సింహ్మాచారి, పాల్వంచ జగతయ్య, బోయిని ఆనంద్, పోచబోయిన మల్లేషం, బల్గూరి అంజయ్య, బావండ్లపల్లి బాలరాజు, కల్లూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల కాలుష్యం పట్ల చర్యలు తీసుకోవాలి



- పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పరిశ్రమల కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్న అడిగారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని చౌటుప్పల్, పోచంపల్లి మండలాలలోని పలు గ్రామాలు తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. 10 నుంచి 15 ఫార్మలేషన్, రసాయన పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయన్నారు. ఈ పరిశ్రమలు వెదజల్లుతున్న రసాయనిక వాయువుల వల్ల వాతావరణం కలుషితమవుతోందన్నారు. దురదృష్ట వశాత్తు పర్యావరణ మంత్రిత్వ శాఖ ఈ పరిశ్రమలను కాలుష్య రహిత కేటగిరిలో ఉంచారన్నారు. ఈ పరిశ్రమలు కార్పొరేట్ పెద్దలకు చెందినవి కావడం వలన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ లో ప్రభుత్వాన్ని కోరారు.

ఐవీఎఫ్ అగ్ర నేతలకు కల్యాణ మహోత్సవ ఆహ్వానం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

వచ్చేనెల 9న జరపబోయే కాచారం కైలాసపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోని శ్రీశ్రీ లక్ష్మీనారాయణ కల్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ నేత గంజి రాజమౌళి గుప్తా, ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూర్వ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు ఆహ్వాన పత్రికలు దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అందించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో దాదాపుగా ప్రతి ఒక్కరూ తమ తమ ఉద్యోగ వ్యాపారాలలో నిమగ్నమై ఉంటున్న ఈ కాలంలో కూడా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాల్లో పూజారిగా ఉంటూ పలువురికి భక్తి ప్రవచనాలు బోధిస్తు ఐవిఎఫ్ తెలంగాణ



రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్గా ఉండడం సంతోషకరమన్నారు. వచ్చే నెల 9వ తారీఖున జరగబోయే శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి లక్ష పుష్పార్చన, బోనాల పండుగ మహోత్సవానికి మమ్మల్ని ఆహ్వానించడం అమ్మవారు కృపాకటాక్షాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐవీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

'ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కర్తలు దరఖాస్తు చేసుకోవాలి'

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు ఆగస్టు 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇన్నోవేషన్ కో-ఆర్డినేటర్ వడ్డేపల్లి సుధీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. సరికొత్త ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తూ, ఆవిష్కర్తలను ప్రోత్సహించడం జరుగుతుందని, ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోందని అన్నారు. అన్ని వర్గాలకు చెందిన ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు, వారి వినూత్నమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించవచ్చుని, వచ్చే ఆగస్టు 15 వ తేదీన అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అనుకూలంగా ఉండేలా రూపొందించబడిందని అన్నారు. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 నెంబరుకు పంపించవచ్చని సూచించారు. దరఖాస్తులో పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు 100 పదాలకు మించకుండా ఆవిష్కరణకు సంబంధించిన వివరణ తప్పనిసరిగా పొందుపర్చాలని తెలిపారు. ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ పనితీరును ప్రదర్శించే రెండు వీడియోలు, అవసరమైన ఇతర వివరాలు పంపించాలని అన్నారు. వచ్చే ఆగస్టు 3వ తేదీలోపు దరఖాస్తులు పంపాలని, అదనపు సమాచారం కోసం జిల్లా కో-ఆర్డినేటర్ సెల్ నెంబర్ 8555802433 ను సంప్రదించాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించడం పట్ల హర్షం

నవతెలంగాణ-రాజాపేట

ప్రస్తుతం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పరిస్థితులను అసెంబ్లీలో వినిపించి పరిష్కరించి న్యాయం చేయాలని కోరిన సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావుకు రాజపేట మండల జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు చెబుతున్నట్టు జర్నలిస్టుల అసోసియేషన్ మండల అధ్యక్షులు ఉప్పల రమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులకుతో మాట్లాడుతూ కూనమ్మనేని సాంబశివరావు ప్రతి పదం సత్యమేనని ఆయన చెప్పిన వ్యాఖ్యలు ప్రతి జర్నలిస్టుల నుండి వచ్చినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, చీర మహిపాల్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింహులు, కార్యదర్శి చిన్నం బాలరాజు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిట్రు శ్రీనివాసులు తదితరులున్నారు. ఈ సందర్భంగా రాజపేటకు వచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములకు శాలువతో జర్నలిస్టులు సత్కరించారు.

మత్తుకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



- భువనగిరి ఏసీపీ రవికిరణ్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

యువత మత్తుకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని భువనగిరి ఏసీపీ రవికిరణ్ రెడ్డి సూచించారు. సోమవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు మన ఆరోగ్యమే ముద్దు అనే పోస్టర్‌ను స్థానిక భువనగిరి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి విడుదల చేసి మాట్లాడారు. అనేక మంది విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారంగా మారుతున్నారన్నారు. డ్రగ్స్ గంజాయి వల్ల ఆరోగ్యాలు పాడవడమే కాకుండా కుటుంబానికి ఆర్థికపరంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సాధారణంగా గ్రామాలలో అనేక మంది యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకుంటూ, చెడు వ్యసనాలకు పాల్పడుతున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడ డ్రగ్స్ గంజాయి కదలికలు కనిపించిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని యువత విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉపాధి కోసం ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, నాయకులు రియాజ్, తరుణ్, సాహిద్ పాల్గొన్నారు.

జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి జిల్లా హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న 3 నెలల జీతం వెంటనే ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న 3నెలల వేతనం చెల్లించాలని శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులు తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మద్దత్తు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 2022 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం పెంచిన కొత్త వేతనాలను ఆసుపత్రి కార్మికులు అందుకుంటున్నారనిన్నారు. భువనగిరి జిల్లా ఆసుపత్రిలో మాత్రం అమలు



కావడం లేదని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లిన ఏలాంటి ప్రయోజనం లేనందున కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారని హాస్పిటల్ కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మెకు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మహేందర్ మద్దతు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, శానిటేషన్ కార్మికులు మేడబోయిన లక్ష్మి గుండు వాణి, జేరిపోతుల కమలమ్మ ఇస్తారమ్మ సులోచన, నరసింహ, సోమనరసయ్య, కృష్ణ, సుగుణ, పాల్గొన్నారు.

'మండల తీర్మాణాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి'

నవతెలంగాణ-రాజాపేట

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తానని కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన హామీని నెరవేర్చాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం రఘునాథపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంటనే రఘునాథపురాన్ని 12 గ్రాములతో కలిపి మండలంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీని వెంటనే ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లో తీర్మానాన్ని ప్రవేశపెట్టి రఘునాథపురం మండల కార్యచరణ ప్రకటించాలని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, మాజీ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, నియోజకవర్గ టిఆర్ఎస్ యువజన ప్రధాన కార్యదర్శి కటకం స్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కటకం వెంకటేష్, నల్ల అశోక్, భోగరాజు, మారమని సోమయ్య, బత్తిని బలరాంగౌడ్, కటకం నాగభూషణం, మాచిన కృష్ణ, కుందనపల్లి రాములు, సోమయ్య , ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కలకుంట్ల కొమురయ్య, మాజీ వార్డు సభ్యులు, బత్తెం సిద్ధరాములు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ-ఆలేరుటౌను

రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలోని తన చాంబర్లో, ఆలేరు మాజీఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ అనంతరం మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మాట్లాడటానికి సమయం ఇచ్చినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు రాజేశం గౌడ్, నేరెళ్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ గౌడ్, సంజీవరావు, శ్రీధర్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని సుంకిశాలకు చెందిన పోలేపల్లి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన పైళ్ల షాలిని వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వారి తన తల్లిదండ్రులు పైళ్ళ సత్యనారాయణ రెడ్డి రమణమ్మ జ్ఞాపకార్థం మృతుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం సోమవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి, చెరకు శివయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి,వరకాంతం రాజేందర్ రెడ్డి, పోలేపల్లి స్వామి, ఈతాప రాములు, పగిడిమర్రి దాశరథ, మంచోజు పరిపూర్ణ చారి, ఇంజమూరి రమేష్, జహంగీర్, పోలేపల్లి నర్సింహా, ఈతాప మల్లేశం పాల్గొన్నారు.

బీఆర్ఏ ఓయూలో ప్రవేశాలకు దరఖాస్తులు

భువనగిరిఅర్బన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ(బీఆర్ఏఓయూ) డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శ్రీ లక్ష్మినరసింహ డిగ్రీ కళాశాల భువనగిరి లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ తెలిపారు. బీఎస్సీలో ప్రవేశానికి ఇంటర్ లో సైన్స్, మాథ్స్ గ్రూప్ అభ్యర్థులు అర్హులని, పదో తరగతి తర్వాత రెండేళ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన వారు అర్హులేనని, ఇంటర్ సర్టిఫికెట్ సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్ స్కూల్, సోసైటీ విద్యార్హత కలిగిన వారు అర్హులేనని తెలిపారు. విద్యార్హతలు, ఫీజుల వివరాలు వెబ్సైట్ లో పొందువర్చారని సూచించారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజును చెల్లించాలని, ఆగస్టు 18లోపు ట్యూషన్ ఫీజును ఆన్లైన్లో చెల్లించాలన్నారు. పూర్తి సమాచరం కోసం సెల్ 9000590545 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రైతులు పంట సాగుకు జాగ్రత్తలు తీసుకోవాలి

- వరి, పత్తి, మొక్కజొన్న సాగుపై రైతుల దృష్టి
- ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన
- నవతెలంగాణతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఈ ఏడాది వానాకాలం కాస్త లేటుగానే ప్రారంభమైందని చెప్పవచ్చు.తొలకరి వర్షాలు పలకరించడంతో రైతన్నలంతా పొలం పనులు ప్రారంభించారు.ఈ తరుణంలోనే ఎరువులు విత్తనాలు షాపులు రైతన్నలతో కిటకిటలాడుతున్నాయి. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వరి, మొక్కజొన్న,పత్తి విత్తనాలు విత్తుతున్నారు. ఏ పంట వేస్తే బాగుంటుంది, రైతులు పండించే ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటలలో రైతులు అధిక దిగుబడి సాధించాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.శ్రీధర్ రెడ్డి వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి జి.శ్రీధర్‌రెడ్డితో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ...

ఆ వివరాలు ఇలా ఉన్నాయి

ప్రతి ఏడాది వానకాలం సీజన్ ప్రారంభంలోనే సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలైన (జీలుగా, జనుము) రైతులు పొలాల్లో చల్లుకొని అవి పూత దశకు వచ్చిన తర్వాత కలియ దున్నాలి. దీని ద్వారా భూసారం పెరిగి,చౌడు కూడా తగ్గుతుంది..

వరి సాగు

పొలం తయారీ వెద పద్ధతిలో వరి సాగు చేసేటప్పుడు నేలను కలియదున్నాలి. నాలుగు మూలలు సమానంగా ఉండేటట్లు పెద్ద పెద్ద మట్టి గడ్డలు లేకుండా చూసుకోవాలి. పొలాన్ని చిన్నచిన్న మడులుగా విభజించుకుంటూ చదును చేయడం వలన నీరు పెట్టడానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది. మట్టి పేరుకున్న తరువాత బురద పదునులో ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలువలు చేయాలి. వీటి ద్వారా ఎక్కువగా ఉన్న నీరు బయటకు పోవడానికి సులువుగా ఉంటుంది. ప్రస్తుతం వరి నాట్లు వేసే రైతులు స్వల్పకాలిక రకాలైన 120-125 కాల వ్యవధిగల రకాలను ఎంచుకోవాలి. నారుమడిని సిద్ధం చేసుకునేటప్పుడు విత్తనాలను మండి కట్టి రెండు నుంచి మూడు రోజుల పాటు అలా ఉంచిన తర్వాత 20 రోజుల ముందే దున్ని పెట్టుకున్న నారుమడిలో చల్లుకోవాలి.ఇందులో ముఖ్యంగా ఎకరా వరి సాగుకు 2 గుంటల నారుమడి సరిపోతుంది.ఈ 2 గుంటల నారుమడికిగాను 2 కేజీల నత్రజని,1 కేజీ బాస్వరం 1కేజీ ఫొటాష్ వంటి ఎరువులు వేసుకోవాలి.నారుమడి పీకడానికి వారం రోజుల ముందు 800 గ్రాముల కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు ఇసుకలో కలిపి చల్లి, పల్చగా నీళ్ల పెట్టాలి. దీని ద్వారా ఉల్లికోడు కాండం తొలచు పురుగు నివారించవచ్చు.

డ్రమ్ సీడర్ పద్ధతి

డ్రమ్ సీడర్ ద్వారా విత్తనాలు విత్తినప్పుడు విత్తనాలు 12 గంటలు నానబెట్టి 24 గంటలు మండెకట్టిన గింజలను డ్రమ్ సీడర్లో వేసి విత్తుకోవాలి. డ్రమ్ సీడర్ కు 4 డ్రమ్ములు ఉంటాయి. ప్రతి డ్రమ్ములో 25 సెంటీమీటర్ల దూరంలో రెండు చివర్ల వరసకు 18 రంధ్రాలు ఉంటాయి. గింజలు నింపిన డ్రమ్ సీడర్ లాగినప్పుడు 8 వరసలలో వరస వరసకు మధ్య 20 సెంటీ మీటర్ల దూరంలో గింజలు పడతాయి.



పత్తి సాగు

ఇక పత్తి విత్తనాలను 50 నుంచి 70 సెంటీమీటర్ల దూరంలో విత్తుకోవాలి. పత్తి మంచి దిగుబడి రావాలంటే రైతులు సరైన ఎరువులు, యాజమాన్యం సస్యరక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పత్తిలో అంతర పంటగ కందిని కూడా వేసుకోవచ్చు.ఇక పత్తి విత్తిన మూడు రోజుల తర్వాత పెండిమిథాలిన్ అనే మందును 1 ఎకరానికి 1000ఎం.ఎల్, పిచికారి చేయాలి. విత్తిన 20-30 రోజులకు క్విజ్హాలో పాస్ ఇథైల్ 400 ఎమ్.ఎల్ ఒక ఎకరానికి కలుపుకొని పిచికారి చేయడం వల్ల కలుపు మొక్కలను నియంత్రించవచ్చు.ఈ ఎరువుల యాజమాన్యంలో భాగంగా 100-125 కేజీల యూరియా,150 కేజీల, ఎస్ ఎస్ పి,50 కేజీల ఫొటాష్ ఎరువులను వేసుకోవాలి.

కలుపు తీయడంలో యాజమాన్యం కీలకం

వెదజల్లు పద్ధతిలో కలుపు యాజమాన్యం కీలకం. ఆరుతడి పద్ధతిలో నీటితడులు పెట్టడం మూలంగా కలుపు ఎక్కువగా పెరుగుతుంది. కలుపును నివారించడానికి విత్తనం వేసుకున్న మూడురోజుల్లో కలుపు మందును చల్లుకోవాలి. అనంతరం 25 రోజులకు మరొక్కసారి కలుపుమందు చల్లుకోవాలి. దీంతో కలుపు మొలకెత్తదు.కలుపుమందులు వేసుకోవడంతో కూలీల అవసరం రాదు. అయితే కలుపు నివారణ కోసం స్థానిక వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన మందులనే ఉపయోగించాలి.మార్కెట్ లో వెదజల్లే పద్ధతిలో కలుపు నివారణను అరికట్టే కలుపుమందులు విరివిగా అందుబాటులో ఉన్నాయి. వెదజల్లే పద్ధతిలో ఏడు నుండి పది రోజులు ముందుగా కోతకు వస్తుంది. నాట్లు వేసే పని ఉండదు కాబట్టి ఎకరాకు రూ.2500 నుండి రూ.3000 పెట్టుబడి ఆదా అవుతుంది. నారు మడి పద్ధతిలో ఎకరా కు 25-30 కేజీల విత్తనం అవసరం ఉంటుంది.నారు పెరగడానికి 30 రోజుల సమయం పడు తుంది. నారు మడికి రూ.రెండు వేలకు పైగా ఖర్చవుతుంది. వెదజల్లే పద్ధతి లో వరి సాగు చేయడానికి ఎకరాకు 12-15 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుంది. నాట్లకు,కలుపు తీతకు కూలీల ఖర్చు అసలే ఉండదు. వెదజల్లే పద్ధతిలో ప్రత్యేకంగా నారు పెంచే అవసరం ఉండదు కాబట్టి మామూలు సాధారణ సాగుకన్నా పంట త్వరగా కోతకు వస్తుంది. ఇది యాసంగిలో ఏప్రిల్, మే నెలలో వచ్చే వడగండ్లు, చెడగొట్టు గాలివానల నుండి పంట నష్టం జరగకుండా తప్పించుకోవచ్చు.

మొక్కజొన్న

మొక్కజొన్న పంటలు అధిక దిగుబడులు సాధించాలంటే పోషకలోప నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి.మొక్కజొన్నలో ప్రధానంగా వచ్చే సమస్య కత్తెర పురుగు.దీని నివారణకు మొదటి దశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.ఈ పురుగు ఉధృతి ఎక్కువైతే తయామిథాక్సిమ్ అలాగే లామ్డా సహలోత్రిన్ అనే మందులను 0.4ఎం.ఎల్ లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలి.

ఆయిల్ ఫామ్ పంట రాయితీ

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పాము పంటకు రాయితీ అందిస్తుంది.దీన్ని రైతులంతా ఉపయోగించుకొని ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలి.ఈ పంట నాలుగేళ్లలో దిగుబడి వస్తుంది.కాబట్టి మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఈ పంటను రైతులు ఉపయోగించుకొని వేసుకోవాలి.

పశువుల ఎరువులు వాడాలి

వరి నాటు వేసే ముందు డీఏపీతోపాటుగా పశువుల ఎరువును ఎక్కువగా వేసి కలియదున్నుకోవాలి. దీనివల్ల పంట ఏపుగా పెరిగి దిగుబడి ఎక్కువగా వస్తుంది.

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 5.82 లక్షల ఎకరాలలో సాగు

సూర్యాపేట జిల్లాలో సాగు అంచనా 5,82,450 ఎకరాలు పంటలు సాగు కానున్నాయి. జిల్లాలో గత ఐదేళ్లగా పంట సాగు విస్తరణ భారీగా పెరిగింది.గతంలో 4లక్షల ఎకరాలకే పరిమితమైన పంట సాగు నేడు 5 లక్షల వరకు చేరుకుంది.ఒక పక్క కృష్ణా జలాలు,గోదా వరి జలాలు, మరోపక్క మూసీ జలాలతో పంట సాగుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.రైతుల ప్రధాన పంట వరిసాగు కాగా రెండో పంటగా పత్తి సాగు నిలుస్తుంది.అధికారులు ఈ ఏడాది పంట సాగు 5,82,450 ఎకరాలు సాగు కానున్నట్లు అంచన వేశాం.ఇందులో వరి 4,65,800 ఎక రాలు,పత్తి 90వేల ఎకరాలు, మొక్క జొన్న 75, కంది 2400 ఎకరాలు, పెసరా 1500 ఎకరాలు, వేరుశనగ 400 ఎకరాలు, చెరుకు 300 ఎకరాలు, మిర్చి 21వేల ఎకరాలు, ఫాం ఆయిల్ 2200 ఎకరాల్లో రైతులు సాగు చేయనున్నట్లు తెలుస్తుంది.

రైతులకు అందుబాటులో విత్తనాలు...ఎరువులు

పంట సాగుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికా రులు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచారు. ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చే విత్తనాల గురించి రైతులకు తెలియపరుస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో వరి విత్తనాలు 75,856 క్వింటాలు, కంది 96 క్వింటాలు, పెసరా 120 క్వింటాలు, జోన్న 6 క్వింటాలు, వేరుశనగ 240 క్వింటాలు, పత్తి 1,80వేల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. అలాగే యూరియా 60,866 మెట్రిక్ టన్నులు కావాల్సి ఉండగా 30,643 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉండగా,డిఏపి 14,996 మెట్రిక్ టన్నులు కావాల్సి ఉండగా 1,849 అందుబాటులో ఉంది. ఎంవిపో 9,738 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 478 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 43,011 మెట్రిక్ టన్నులు కావాల్సి ఉండగా 13,666 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. అలాగే ఎస్ఎస్పి 5,859 మెట్రిక్ టన్నులకు గాను 416 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంది.

రైతు బీమా చేసుకోవాలి

తప్పనిసరిగా కొత్తగా పట్టా పాస్ బుక్కులు వచ్చిన రైతులంతా రైతు బీమా చేసుకోవాలి.జూలై 10న, బీమా ప్రారంభమై ఆగస్టు 5 కొరకు ఉంటుంది కావున రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ - కార్డు, అప్లికేషన్ ఫామ్ జిరాక్స్ లు తీసుకొని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో అందించాలి.

సారు.. కారు.. 16 అని విర్రవీగిన వాళ్లకు ఎంపీ ఎన్నికల్లో గుండు సున్నా

- అసెంబ్లీ సమావేశాల్లో కారు గాలి తీసిన మునుగోడు ఎమ్మెల్యే
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

సారు.. కారు ..16 అని విర్రవీగిన వాళ్లకు ఎంపీ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా రాకుండా గుండు సున్నా స్థానంకే పరిమితమయ్యారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వ చేసిన వైఫల్యాలను అసెంబ్లీలో ప్రసంగిస్తూ సార్ ఎక్కడ పోయిండు .. కార్ ఎక్కడ పోయింది ... 16 స్థానాలు ఎక్కడ పోయాయి అధ్యక్ష అంటూ కారు గాలి తీసినంత పని చేశారు. పవర్ సెక్టర్లో ఏదైనా నిర్ణయం తీసుకునేటప్పుడు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా బాధ్యతాయుతంగా తీసుకున్న నిర్ణయాల వల్ల ఈరోజు పవర్ సెక్టర్ ఇబ్బందులు ఎదుర్కొంటుంది అని అన్నారు.బీఆర్ఎస్ పదేపదే రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం కాదు , ఉచిత కరెంటు కాన్సెప్టే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన గొప్ప పథకం అని అన్నారు.అప్పట్లోనే రైతుల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరూపించుకుంది అని గుర్తు చేశారు.

నల్గొండ జిల్లా దామరచర్ల వద్ద థర్మల్ పవర్ ప్లాంట్ పెట్టాలన్న నిర్ణయం ఎందుకు తీసుకున్నారో ఇప్పటికీ తెలియదు..!

25 వేల కోట్ల ప్రాజెక్ట్ అనుకుంటే 36 వేల కోట్లకు పెరిగింది.బీహెచ్ఈఎల్ కు 20 వేల కోట్ల వరకు నామినేషన్ ప్రతిపదికన ఇచ్చారు, మిగతా పనులన్నీ కాంట్రాక్టర్లకు టెండర్ సిస్టం ఫాలో కాకుండా ఇష్ట రీతిన ఇచ్చారు అని ఆరోపించారు.ఎన్టీపీసీ ఉత్పత్తి చేసి 2400 మెగా వట్ల కరెంటు ఇస్తామన్న... అది తీసుకోకుండా యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకున్నారు.కొన్ని వేల కోట్ల ప్రజాధనాన్ని వృధాగా ఖర్చు చేయడం బాధాకరం అని అన్నారు. కరెంటు విషయంలో రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం కట్టుబడి ఉంది రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తామని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నాం .పవర్ సెక్టారులో నూతన టెక్నాలజీ ని ప్రవేశపెట్టి రైతులకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ను అందిస్తాం అని అన్నారు.

అందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి



- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. రాజపేట మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సీపీఐ నిర్మాణ మహాసభలో ఆయన మాట్లాడారు. శరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య పాల్గొని గంధముల రిజర్వాయర్ పనులు చేపట్టి ఆలేరు ప్రాంతానికి సాగునీరు అందించాలని, జిల్లాలో గల పెండింగ్ కాలువలను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని, డిమాండ్ చేశారు. చిగుళ్ల లింగం మాట్లాడుతూ మండలంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రి చేయాలని, గ్రామాలలో నిరుపేదలకు రేషన్ కార్డులు అందించాలని, అర్హులైన వారందరికీ వయోజన పెన్షన్ , వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని కోరారు. గ్రామాలలో పార్టీని బలోపేతం చేసుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, ఆకుల బాలనర్సయ్య గొల్లూరి రాములు, ఉప్పల్ రెడ్డి, నంద బిక్షపతి, మంగ ఐలయ్య, ప్రవీణు , గుజ్జ కృష్ణ, మూల హరినాథ్ ,బొద్దుల మహేష్, దయ్యాల సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రలైజ్‌డ్ కిచెన్ విధానంతో వంట కార్మికుల పొట్ట కొట్టొద్దు

- 31న చలోహైదరాబాద్

నవతెలంగాణ-దేవరకొండ



సెంట్రలైజ్‌డ్ కిచెన్ విధానంతో వంట కార్మికుల పొట్టలు కొట్టే విధానాన్ని విరమించుకోవాలని ఏసీఐటీయూ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి హరే రామ హరే కృష్ణ సంస్థ ప్రతినిధులతో చర్చించి, సెంట్రలైజ్‌డ్ కిచెన్ విధానంతో, కొడంగల్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని పేర్కొనడం వంట కార్మికుల పొట్ట కొట్టడమే అన్నారు. దీంతో రాష్ట్రంలో 5400 పాఠశాల వంట కార్మికుల జీవితాలపై దెబ్బ కొట్టేందుకు సిద్ధమైనట్లు ఆరోపించారు. సెంట్రలైజ్‌డ్ కిచెన్ విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 31వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వంట కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, డివిజన్ కోశాధికారి జూలూరు వెంకట్రాములు, మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు జంపుల జంగమ్మ, ఆలమోని మల్లయ్య, నోముల ధనలక్ష్మి, పసుల శోభారాణి, అందుగుల భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం శర్మ ఆశయంతో ముందుకు సాగాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నరసింహులు



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

నేటి యువత ప్రకాశంశర్మ ఆశయంతో ముందుకు సాగుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మతోన్మాద విదానాలపై, పోరాటలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నరసింహులు పిలుపునిచ్చారు. యాదగిరి గుట్ట మండలం పెద్ద కందుకూరు సోమవారం, భీమగాని మల్లయ్య గౌడ్ 15వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. నాటి తెలంగాణ పోరాట స్ఫూర్తినీ, నేటి యువత కొనసాగించాలని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, ప్రజా చైతన్యంతో రజాకార్లను తరిమికొట్టి, పేదలచేత బందూకులు పట్టించి, బానిసత్వ నిర్మూలన కోసం, ఉద్యమాలు నిర్వహించిన ఘనత, వీరతెలంగాణ విప్లవ పోరాటానికి ఉందన్నారు. ఎర్ర జెండా ద్వారానే పేదల బ్రతుకులు మారుతాయని అన్నారు. గ్రామాలలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచి, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా, ప్రతి కార్యకర్త, దృడసంకల్పంతో, అమరుల ఆశయ సాధన కోసం కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, మాజీ సర్పంచులు భీమగాని రాములు గౌడ్, భీమగాని మాధవి, పత్తి నర్సింలు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జోగు యాదగిరి, పాల సంఘం చైర్మన్ జోగు శ్రీనివాస్, భీమగాని మల్లయ్యగౌడ్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం తాగితే చర్యలు : ఎస్సై

నవతెలంగాణ-త్రిపురారం

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వీరశేఖర్ హెచ్చరించారు. ఆదివారం రాత్రి త్రిపురారం మండల కేంద్రం పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న కొందరిని గుర్తించిన కేసు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ బహిరంగ ప్రదేశాలో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే ఆ వాహనాలను సీజ్ కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

రైతుబీమా...అన్నదాతలకు ధీమా...



- భూమి ఉన్న ప్రతి రైతు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎడవల్లి గిరి ప్రసాద్ మండల వ్యవసాయాధికారి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుబీమా పథకం రైతన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ అన్నదాతల ధీమా పెంచుతుంది..వ్యవసాయ భూ పట్టాలు పొంది ఉండి.. ఏ ఇతరకారణంతోనైనా మరణిస్తే రూ.5 లక్షలు అందించి వారికి ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. 2018 నుంచి అమలు చేస్తున్న ఈ పథకానికి అవసరమైన ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తోంది. రైతుమృతి చెందినట్లు వ్యవసాయ అధికారులకు సమాచారం అందిస్తే క్షేత్రస్థాయిలో విచారించి పరిహారం అందిస్తారు. ప్రతి ఏటా భూములు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్న క్రమంలో ప్రతి భూమి ఉన్న ప్రతి ఒక్కరికి రైతు బీమా తో ధీమా కలిగించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చి ప్రతిసారి నమోదు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తుంది. నూతనంగా పట్టాలు పొందినవారితో పాటు ప్రస్తుత లబ్ధిదారుల వివరాల్లో మార్పు చేసుకునేందుకు అవకాశం లభించింది. అర్హులైన రైతులు ఆగస్టు 5 లోగా స్థానిక మండలవ్యవసాయ అధికారులకు దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది. భూమి ఎన్ని చోట్ల ఉన్న ఒక ఒక్కచోటనే బీమాకు అర్హులు. సంబంధిత రైతులు వారే స్వయంగా కార్యాలయానికి వెళ్లి అధికారి సమక్షంలో దరఖాస్తు అందజేయాలి. పట్టా పాసుపుస్తకం, ఆధారాకార్డు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ల ను ఆగస్టు 5 లోగా అందజేయాలి.

అర్హతలు ఇవి..

పట్టా పాసుపుస్తకం కలిగి ఉండాలి. ఆధార్ కార్డులో వయసు 18 నుంచి 59 సంవతరాల మధ్య ఉండాలి.ఈ ఏడాది జూన్ 28 వరకు పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు మాత్రమే అర్హులు.ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి..

క్యాంపెయిన్ కమిటీ జిల్లా కార్యదర్శిగా గణేష్

నవతెలంగాన-చిట్యాల



చిట్యాల పట్టణానికి చెందిన గంగారపు గణేష్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కార్యదర్శిగా నియమిస్తూ ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడు పాలగోని వెంకటేష్ గౌడ్ సోమవారం ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియమానికి సహకరించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, క్యాంపెయిన్ కమిటీ కో ఆర్డినేటర్ వనమాల రమేష్ నేత, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, చిట్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

గౌడ సంఘం అధ్యక్షునిగా సత్తయ్య గౌడ్

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలోని శాలిలింగోటం గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షునిగా లోడే సత్తయ్య గౌడ్ ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో సత్తయ్య గౌడ్ గెలుపొందాడు. ఈ సందర్భంగా సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థుల సమస్యల సాధనకు కృషి చెస్తానని తనను అధ్యక్షలుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కుమ్మరి కుండలకు తగ్గుతున్న గిరాకీ

- మట్టి పాత్రల స్థానాన్ని ఆక్రమించిన ప్లాస్టిక్
- జీవనోపాధి కోసం నగరాలకు వలస

నవతెలంగాణ-నకిరేకల్



ఇది నాటి నానుడి. 1990 నుండి వస్తున్న విప్లవాత్మక మార్పులతో కులవృత్తులు రోజురోజుకు క్షీణించి క్షీణించి పోతున్నాయి. ఫలితంగా గ్రామాలలో కులవృత్తులు చేసే వారి సంఖ్య రోజు రోజుకు పడిపోతుంది. మట్టి పాత్రలు, కుండల స్థానంలో స్టీలు, ఇత్తడి, ప్లాస్టిక్ బిందెలు విరివిగా వాడటంతో కుమ్మరులు తయారు చేసే కుండలకు గిరాకీ తగ్గిపోతుంది. నకిరేకల్ మండలంలో మునిసిపాలిటీ 17 గ్రామపంచాయతీలు ఉన్నాయి ప్రతి గ్రామంలో కులవృత్తిపై ఆధారపడి 30 నుండి 40 కుటుంబాలు ఆధారపడి జీవనం సాగించేవి. కానీ నేడు ఆ సంఖ్య పది కుటుంబాల లోపు పడిపోయింది. గ్రామాలలో ఉపాధి దొరకకపోవడంతో కుమ్మరులు వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. మరి కొంతమంది హైదరాబాదు లాంటి నగరాలకు తమ జీవనోపాధిని కోసం వలసలు వెళ్తున్నారు.

కుండలవైపు మొగ్గు చూపని గీతన్నలు

కల్లుగీత కార్మికులు తాటి, ఈత చెట్ల నుండి కల్లు గీసేందుకు విరివిగా గొలలకు లొట్లు (కుండలు) అమర్చేవారు. తాటి చెట్టు నుండి కల్లును కిందకు దింపేందుకు సైతం కుండలను వాడేవారు. నేడు కల్లును దింపేందుకు ప్లాస్టిక్ బిందెలు, క్యాన్లు వాడుతున్నారు. తాటి గొలలకు సైతం 50 శాతం వరకు ప్లాస్టిక్ బిందెలు, క్యాన్లను అమరుస్తున్నారు. గతంలో చిప్పలలో కల్లు తాగేవారు. ప్రస్తుతం బాటిల్స్, చెంబు లలో తాగుతున్న పరిస్థితి ఉంది.

ఇండ్లలో కనిపించని మట్టి పాత్రలు

1990 దశకం కంటే ముందు ఇండ్లలో మట్టి పాత్రలు విరివిగా వాడేవారు. కానీ నేడు మట్టి పాత్రల స్థానాన్ని స్టీలు బిందెలు, సర్వలు ఆక్రమించాయి. పేదవాడి ఫ్రిడ్జ్ గా భావించే కుండలకు వేసవిలో గిరాకీలు సైతం ఉండటం లేదు. కార్తీక మాసంలో వాడే దీపపు చెమ్మల స్థానంలో కొవ్వొత్తులు, ఎండిన నిమ్మ డొప్పలు వాడుతున్నారు. దీంతో కుమ్మరులకు గిరాకీలు పూర్తిగా తగ్గిపోయాయి.

బోనాల కుండలు, వేసవికుండలే శరణ్యం

కుమ్మరులు తయారు చేసే మట్టి కుండలకు వేసవి, బోనాల ఉత్సవాల సమయంలోనే గిరాకీ ఉంటుంది. ఆ రెండు నెలల కాలంలోనే మట్టి పాత్రలు, వాటి మూతలు, కుండలు తయారు చేసున్నారు. మిగిలిన 10 నెలల కాలంలో వ్యవసాయ కూలీలుగా తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

గిరాకీ బాగా తగ్గింది : గర్షకోటి శంకర్, నోముల



మట్టి కుండలకు గిరాకీ బాగా తగ్గింది. వాడే వారి సంఖ్య తగ్గిపోవడంతో ఆదాయం అంతంత మాత్రం గానే ఉంది. ఎండా కాలం కుండలకు, బోనాల పండుగ, ఎల్లమ్మ పండుగలకు గురుగులు, కంచులకు గిరాకీ ఉంటుంది. బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే గీత కార్మికులు లొట్ల కోసం కుండలను కొనుగోలు చేస్తారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జులై 30, 2024 | www.navatelangana.com

ఉద్యోగ విరమణ సత్కారం

నవతెలంగాణ-రాజపేట



రాజాపేటకు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ సోదరుడు నమిల సత్య నారాయణ గౌడ్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలోని రైల్వే హాస్పిటల్‌లో ఎస్ఆర్ బై హెచ్ఎ ఉద్యోగిగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.సునీల్ కుమార్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఉద్యోగ సంఘు అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ విలువలకు నిదర్శనం జైపాల్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌను



కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటురియన్ సూదిని జైపాల్ రెడ్డి జీవితం అత్యుత్తమ రాజకీయ విలువలకు నిజాయితీ నిదర్శనం అని రాజకీయ విలువలకు ఆదర్శ శిఖరమాని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి అన్నారు. సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్ లోని స్ఫూర్తి స్థల్ లో నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు నేడు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతుబీమాకు 'మరో అవకాశం'

- ఆగస్టు 5 వరకు దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 28 వరకు పట్టాపాస్ పుస్తకం పొందిన రైతులు అర్హులు
- దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈవోలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఆరుగాలం కష్టపడినా పంట రైతుల చేతికి అందే వరకు ఆదాయం కనిపించని పరిస్థితి. ప్రకతి వైపరీత్యాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులతో పంటల్లో దిగుబడి తగ్గి ఆదాయం తగ్గుతోంది. తరచూ ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొ లేక పంటల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఏటా అనేక మంది అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ తరుణంలో రైతులకు అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పంటల పెట్టుబడికి రైతుబంధు అందించడంతోపాటు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో బీమా సౌకర్యం కల్పిస్తోంది. 2018లో ఈ పథకాన్ని రూపొందించి అర్హులైన ప్రతీ రైతు నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు, తల్లితండ్రుల నుంచి వారసత్వంగా భూములు పొందిన కొత్త వారికి పాస్ పుస్తకాలు పొందిన వెంటనే రైతుబీమాకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. తాజాగా ప్రభుత్వం రైతుబీమా దరఖాస్తులకు మరో అవకాశం కల్పించింది.

550684 మంది రైతులు

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 550684 మంది రైతులు ఉన్నారు. అందులో 391883 లక్షల మంది రైతులకు రైతుబీమా పథకానికి పాత వాళ్లకు వ్యవసాయ శాఖ అధికారులు రెన్యువల్ చేశారు. ఈ ఏడాది కొత్తగా 23003 వేలమంది రైతులు రైతు బీమాకు అర్హత ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. వీరిలో ఇప్పటివరకు 4906 మంది రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్నారు. మరికొంత మంది రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఉన్నా ఆధార్ కార్డులో తప్పులు, పట్టాపాస్ పుస్తకా ల్లోని వివరాలు ఆధార్ వార్డులోని వివరాలతో సరి పోకపోవడంతో దరఖాస్తు చేసుకోలేకపోయారు. వారు కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకునేందుకు వీలుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఆగస్టు 5లోగా దరఖాస్తులు

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరోసారి అవకాశం కల్పించింది. అయితే జూన్ 28లోగా కొత్త పట్టాపాస్ పుస్తకం పొందిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతీ క్లస్టర్ పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కొత్తగా పాస్ పుస్తకం పొందిన రైతులు మాత్రమే రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో దరఖాస్తులు అందించిన రైతులు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదు. 18 నుంచి 59 ఏళ్లలోపు వయస్సు ఉన్న వారు పట్టాదారు పాస్ పుస్తకం గానీ.. డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పత్రాలు, ఆధార్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను దరఖాస్తు ఫారంతో జత చేయాల్సి ఉంటుంది. సంబంధిత పత్రాలను ఆగస్టు 5 లోగా క్లస్టర్ ఏఈవోలకు అందించాలి. బీమాకు సంబంధించిన ప్రీమియం నగదును ప్రభుత్వమే భరిస్తోంది. రైతులు ఏదైనా కారణంతో మరణిస్తే బీమా కంపెనీ ద్వారా ప్రభుత్వం నామినీకి 10 రోజుల్లోనే రూ.5లక్షలు చెల్లిస్తుంది.బాధిత కుటుంబం భవిష్యత్తులో ఏదైనా ఉపాధి పొందేందుకు ఆ నగదు ఉపయోగకరంగా మారుతుంది.

171 మంది రైతులకు బీమా చెల్లింపు

2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో1339 మంది రైతులు వివిధ కారణాలతో మరణించారు. వారిలో 1171 మంది రైతు కుటుంబాలకు బీమా డబ్బులు రూ.5 లక్షల చొప్పున 58.55 కోట్లు చెల్లించారు. ఇంకా 168 మంది చనిపోయిన రైతులకు సంబంధించి బీమా డబ్బులు చెల్లించాల్సి ఉందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. అయితే కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతుల తోపాటు గతంలో రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోని రైతులందరూ ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

నేరుగానే వెళ్లి ఎన్రోల్ చేయాలి ..

శ్రవణ్ కుమార్ (జిల్లా వ్యవసాయ శాఖ అధికారి)



జిల్లాలో కొత్తగా పట్టాపాస్ పుస్తకం పొందిన రైతులు ఆగస్టు5లోగా సంబంధిత క్లస్టర్ ఏఈవోలకు దరఖాస్తులు అందించాలి. నల్లగొండ జిల్లాలో 23003 మంది రైతులు రైతు బీమాకు అర్హత కలిగి ఉన్నారు. జిల్లాలో ఉన్న 140 రైతు వేదికలలో ఉన్న ఏఈఓ లు రైతుల వద్దకు నేరుగా వెళ్లి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, అప్లికేషన్ ఫామ్, నామిని ఆధార్ కార్డు, తీసుకొని రైతు బీమాకు దరఖాస్తు చేయాలి. నామిని ఒకవేళ మైనర్ అయితే మరొక మేజర్ వ్యక్తిని పెట్టుకోవచ్చు. ఏఈఓలు వ్యక్తిగతంగానే వెళ్లి వివరాలు రికార్డు చేయాలి తప్ప ఫోన్లో తీసుకోవద్దు.గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.

హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట



పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ఎళ్ల తరబడి కొనసాగుతున్న హాస్టల్ భవనాలకు మరమ్మతులు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ హాస్టల్లో యాత్రలో భాగంగా సోమవారం స్థానిక ఎస్సీ బి, ఏ2, బి2, కళాశాల వసతి గృహం ,బిసి బాలికల హాస్టల్ లో సర్వే నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. హాస్టల్ లో విద్యార్థులకు సరిపడే విధంగా వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు.ఎళ్ల తరబడి అద్దె భవనాల్లోని కొన్ని హాస్టల్లో పెచ్చులు ఊడి విద్యార్థుల పై పడే ప్రమాదం ఉందన్నారు. వెంటనే వాటికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాల నిర్మించలన్నారు.హాస్టల్లో సౌకర్యాలు మెరుగుపరచడం కోసం ఎంపిక చేసిన స్పెషల్ ఆఫీసర్లు విద్యార్థుల మౌలిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే జనరేటర్ లేదా ఇన్వర్టర్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. కొన్ని హాస్టల్లో కరెంటు పోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా అధికారులు చేయడం లేదని విమర్శించారు. ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలుతుండడంతో వెంటనే విద్యార్థులకు డాక్టర్ల ద్వారా హెల్త్ చెకప్‌లు నిర్వహించాలని తెలిపారు. ప్రతి హాస్టల్లో మెడికల్ కిట్ లు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్, జిల్లా నాయకులు దేవరకొండ గిరి, నెమ్మది మనోజ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

31న చలో హైదరాబాద్

- కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ జిల్లా కన్వీనర్ ఎం.రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట

కాంట్రాక్టు ఎజన్సీ లను రద్దు చేసి, కాంట్రాక్ట్ కార్మికులను, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31 న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయాలనితెలంగాణ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ జిల్లా కన్వీనర్ ఎం. రాంబాబు సోమవారం ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కాంట్రాక్టు విభాగంలో పని చేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరేన్స్ కల్పించాలని, ప్రమాద బీమా 10లక్షలు చెల్లించాలని పేర్కొన్నారు.హైదరాబాద్ లో నిర్వహించే ధర్నా లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

యువతను పెడదారి పట్టిస్తున్న పాలకవర్గాలు

- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధర్మేంద్ర

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



దేశంలోని పాలకవర్గాలు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నిరుద్యోగ సమస్యను పెంచి కులం మతం ప్రాంతాల పేరుతో రెచ్చగొడుతూ యువతను పెడదారి పట్టిస్తున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ధర్మేంద్ర ఆరోపించారు. సోమవారం ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటానుకోట్ల యువ మేధస్సు కలిగిన మనదేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలేక యువత పెడదారి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టెర్రరిస్టులుగా డ్రగ్స్, గంజాయికి బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ఉత్తిమాటేనని ఆరోపించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి నియామకాలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో నూతన పరిశ్రమలను నెలకొల్పాలని స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలోజిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి లింగా నాయక్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్, అన్నమల్ల నవీన్, గడ్డం నవీన్, మల్లేష, బండారు శంకర్, కొండల్, మహేష్, సతీష్, పులకరం ఆంజనేయులు, కట్కూరి లింగస్వామి, కొండ్రెడ్డి సాయిపాల్గొన్నారు.

ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్‌గా జామ్లా

నవతెలంగాణ-శాలిగౌరారం



ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్‌గా ముడావత్ జామ్లా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మేనేజర్ గా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ హన్మకొండకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మేనేజర్ జామ్లా మాట్లాడుతూ బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు పాకెట్ మనీ ఇవ్వాలి

- పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పెరుగుతున్న ధరలకనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు రూ.2500 పెంచాలని, పాకెట్ మనీ రూ. 1500 ఇవ్వాలని సంక్షేమ హాస్టల్ల సమస్యలపై అధ్యయన యాత్రలు నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగర్జున కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలిక ఎ, బి హాస్టల్లో ఆ సంఘం ఆధ్వర్యంలో సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, పెండింగ్ లో ఉన్న పాకెట్ మనీ డబ్బులు వెంటనే ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న మెనూను సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు సరైన పోషకాహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోమల నివారణకు దోమ తెరలు, కిటికీలకు జాలీలు లేకపోవడంతో దోమలు విపరీతంగా కుడుతున్నాయని విద్యార్థులు సర్వేలో వాపోయారని తెలిపారు. అన్ని మెటీరియల్స్‌ను, ఆట వస్తువులను వెంటనే ప్రభుత్వం అందించాలన్నారు. హాస్టల్లో ఉదయం పూట పెట్టాల్సిన టిఫిన్ పెట్టడం లేదని, ప్రతిరోజు రైస్, కిచిడీ, మాత్రమే పెడుతున్నారని, కనీసం ఇడ్లీ, పూరి,వడ వంటి టిఫిన్లకు విద్యార్థులు నోచుకోవట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుదలకు తక్షణమే బడ్జెట్ కేటాయించాలన్నారు. హాస్టల్‌కు ప్రభుత్వ వైద్యాధికారులు నెలకోసారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్ పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్‌లోని ఎస్సీ, బీసీ బాలికల ప్రభుత్వ హాస్టల్‌కు పక్కా భవనాలు నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటేపాక కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో ఎస్సీ బీసీ బాలికల ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను సందర్శించారు విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నందున అరకొర వసతులు మాత్రమే ఉన్నాయన్నారు. వీటివల్ల బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలలో వర్షం వచ్చినప్పుడు కురుస్తున్నాయని, వెంటనే పక్కాభవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఆదిమల్ల సుధీర్, ఏర్పుల నరేష్, నాగార్జున పాల్గొన్నారు.



నకిరేకల్...



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండల కేంద్రంలోని కమ్మ గుడానికి చెందిన మార్నేని స్లివమ్మ, మార్నేని సుజానమ్మ, మార్నేని శ్రావణ్, పల్లపోతుల మరిలమ్మ గత కొత్త కాలం క్రితం అనారోగ్యానికి గురి కావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో నా కుటుంబాన్ని ఆదుకునేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన 15 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ సొంత సహాయంతో పాటు ప్రభుత్వ నుండి అందే ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందించాలన్నదే రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని అన్నారు .ఈ కార్యక్రమంలో ఇటుకులపాటి బాలయ్య, వల్లం చెట్ల రవి, ఇటుకులపాటి మధు, మార్నేని ఆరోగ్య, మక్కెన సాగర్, కూరపాటి సాగర్, మార్నేని గేగోరి, రామ్నేని శౌరి, గడిగోటి మైకల్ తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌ల బకాయి బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-రాజపేట

మాజీ సర్పంచ్‌ల బకాయి బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఆగస్టు 2న అసెంబ్లీని ముట్టడించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన రాజాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్ ల బాధలు వివరిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే బిల్లులు చెల్లిస్తామని తెలిపారని, గత కొంతకాలం నుండి సంబంధిత మంత్రులు రాష్ట్ర గవర్నర్ ను కలిసి వినతి పత్రాలు కూడా అందజేసినట్లు వివరించారు. ఇప్పటివరకు అప్పుల పాలై రాష్ట్రంలో 79 మంది మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 8 నెలల నుండి బిల్లులు చెల్లిస్తామని ఆలస్యం చేస్తున్నారని గుంటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిధులు ఖర్చు చేసిన మాజీ సర్పంచుల కు బిల్లులు వెంటనే అందించి ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గు నర్సిరెడ్డి, కనకయ్య, రాములు, పంబ కరుణాకర్ తదితరులున్నారు.

నరసింహాచార్యులకు అంతర్జాతీయ పురస్కారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతెనాలిలోఎన్జీవో కళ్యాణ మండపంలో పద్మభూషణ్ గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పద్య రచన పద్యాల పోటీ, ఏకపాత్ర పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని మాండ్ర గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పెల్లి నరసింహాచార్యులకు పద్య పోటీలో పద్మభూషణ్ గుర్రం జాషువా అవార్డు, అర్చక పురోహితంలో సేవారత్న నంది అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మెన్‌డాక్టర్ పెద్దిటి యోహన్సంయుక్త కార్యదర్శి జి ఎస్ రాజు జ్యోతి ప్రజ్వల ,డాక్టర్ సుజాత అక్షయస్వామి, సాంస్కృతిక సేవా సమితి, జిల్లా పరిషత్ చైర్మెన్‌తెనాలి కత్తెర హని క్రిష్టిన,మనం ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కె చక్రవర్తి, హెచ్ ఝాన్సుందర్రావు అధ్యక్షులు జాషువా సాంస్కృతిగా సాహితీ వినుకొండ డాక్టర్ జి రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


- డాక్టర్ దువ్వా నవీన్

నవతెలంగాణ-నాంపల్లి

సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి మండలంలోని పసునూరు ఉప ఆరోగ్య కేంద్రం వైద్యులు దువ్వా నవీన్ ప్రజలను కోరారు. సోమవారం పసునూరు ఉప ఆరోగ్య కేంద్రం పరిధిలోని నామా నాయక్ తండా గ్రామాన్ని వైద్య బృందంతో సందర్శించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించారు. ఈ నెల 31న నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆషాడ మాసం... గోరింట సందడి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



ఆషాడ మాసంలో స్త్రీలు యువతులు గోరింటాకుతో సందడి చేయడం సహజమే. ఆ గోరింట వేడుకను కూడా అనుబంధాల వారధిగా సామూహికంగా జరుపుకోవడం విశేషం. ఆ విశేషానికి నల్లగొండ పట్టణంలోని పానగల్ రోడ్డు శ్రీనగర్‌కాలనీ వేదిక అయింది. సోమవారం కాలనీలోని మహిళలంతా ఒకచోట గూడి ఆనందోత్సాహాల నడుమ గోరింట వేడుకను జరుపుకున్నారు. సామూహిక భోజనాలు, పిల్లల కేరింతలు ఆటపాటల మధ్య సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మంగమ్మ, మాధవి, పద్మ, సంధ్య, రాజేశ్వరి, కవిత, సుజాత, మంజుల, లక్ష్మి, అశ్విని, సుభద్ర, ధనలక్ష్మి, జ్యోతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల తల్లిదండ్రుల తీరు మారాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల తీరు మారాలని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు,ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ లు కోరారు.ఆదివారం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న తప్పిదాలు సరిచేయాల్సిన తల్లిదండ్రులు పట్టించుకోకపోగా సరిచేసే క్రమంలో ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకించడం సరికాదని చెప్పారు.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీషను సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు.రెండు నెలల నుండి కటింగ్ విషయంలో హెచ్చరిస్తున్నా అటు తల్లిదండ్రులు ఇటు విద్యార్థులు పెడచెవిన పెట్టారని విద్యార్థులను సంస్కరించే ప్రయత్నం తప్ప మొరొకటికాదని అన్నారు..సమావేశంలో ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,సురేందర్ రెడ్డి,శ్రీధర్,ముత్యాలు, మక్ల,జయరాజు,తదితరులు పాల్గొన్నారు.